గెస్ట్ టీచర్ల నిరసన

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న గెస్ట్ టీచర్లు

పెనుబల్లి, ఫిబ్రవరి 7 : తెలంగాణ మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల పాఠశాలలో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లు బుధవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు సమానంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. పనికి సమాన వేతనాన్ని అందించాలని కోరారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోతు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.నరసింహారావు, ఏబీఎన్ రహీంసుభాని, వంశీ, కిషోర్, బాలకృష్ణ, నాగేశ్వరరావు, ప్రసాదరావు, జాను, కస్తూరి, ఎల్.నరసింహారావు, వెంకటేశ్వర్లు, రహీం, సుభాని, బాలకృష్ణ, నాగేశ్వరరావు, ప్రసాద్, వంశీకృష్ణరాజు, కస్తూరి, రమేశ్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా

ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న అధికారులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 7: మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో పలు అక్రమాలు అవకతవకలు వెలుగు చూశాయి. ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీల వివరాలను బుధవారం తిరుమలాయపాలెంలో ప్రజావేదిక నిర్వహించారు. పలు గ్రామాల్లో మస్టర్లలో తప్పుడు నమోదులు, పనులకు సంబంధించిన రికార్డుల్లో తేడాలు, మొక్కల పెంపకంలో అవకతవకలు బయటపడ్డాయి. అవకతవకలకు సంబంధించి పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా విధించారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ శిరీషా, ఏపీవో పవన్, రమేష్, ఎస్సార్పీ రాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి

మాట్లాడుతున్న మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 7 : కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసీలో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగులు నాణ్యమైన బొగ్గును ఉత్పత్తికి కృషిచేయాలన్నారు. కిష్టారం ఓసీలో ఉత్పత్తి లక్ష్యాన్ని 83రోజుల ముందుగానే సాధించిన ఉద్యోగులకు మల్టీ కమిటీ టీం సభ్యులు అభినందనలు తెలిపారు. డీజీఎం(ఐఈడీ) ఎన్.యోహాన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం, ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం జీవీ.కోటిరెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) హనా సుమలత, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, కిష్టారం ఓసీ పీవో ఎంవీ.నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజినీర్ రమణారావు, మేనేజర్ రామకృష్ణ, రక్షణ అధికారి గోపి కిషోర్, సంక్షేమ అధికారి సందీప్, ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కల్లంలో మిర్చి చోరీ

వైరా రూరల్, ఫిబ్రవరి 7 : వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో చెరుకూరి కృష్ణారావు అనే రైతు మిర్చి కల్లంలో మిర్చిని దొంగలు చోరీ చేశారు. కల్లంలో ఆరబోసిన సుమారు ఏడు క్వింటాళ్ల మిర్చిని అర్ధరాత్రి సమయంలో దొంగలు అపహరించారు. వైరా పోలీస్‌స్టేషన్‌లో కృష్ణారావు ఫిర్యాదు చేశారు.

'ఉపాధి' పనుల్లో కొర్లగూడెం టాప్

కల్లూరు, ఫిబ్రవరి 7: 2021 నుంచి 2023 వరకు కూలీలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించడంలో కొర్లగూడెం గ్రామం ప్రథమ స్థానంలో ఉందని తనిఖీ అధికారులు తెలిపారు. గ్రామంలో 180మంది ఉపాధి కూలీలు ఉండగా 2021 నుంచి 2023 వరకు రూ.30 లక్షల పనులు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ సురేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, సాంకేతిక అధికారి పుల్లారావు సహకారంతో గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలందరికీ న్యాయం చేస్తున్నామని ఎంపీడీవో రవికుమార్, ఏపీవో హేమమాలిని తెలిపారు. గ్రామాల్లో జాబుకార్డులు ఉన్న వారందరికీ ఉపాధి కల్పిస్తామన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K.
9160900024 / 9640400073.
NT-319433-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రభుత్వ వైద్యశాలలపై
ప్రజలకు నమ్మకం కలిగించాలి

వైద్యులు, వైద్యసిబ్బందికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 7: ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దావఖాన, ఆరెకోడు తండాలో గ్రామ పంచాయతీ భవనం, గుదిమళ్లలో పల్లె దావఖాన నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందుతుందని ప్రజల్లో నమ్మకం రావాలని, వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. 6 గ్యారంటీలను వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామన్నారు. అనంతరం పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రహరీని త్వరలో నిర్మిస్తామన్నారు. తాగునీటి సరఫరాకు నియోజకవర్గం ఒకే కార్యాచరణ సిద్ధం చేసి సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వీపీ గౌతమ్, ఇన్‌చార్జి జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రాములునాయక్, డీపీవో హరికిషన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డీఈవో సోమశేఖరశర్మ, ఆర్డీవో గణేశ్, రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, పీఆర్ ఈఈ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, ఎంపీపీ బెల్లం ఉమా, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో రవిందర్ రెడ్డి, ఎంఈవో శ్యాంసన్ పాల్గొన్నారు.

ఏఎంసీ సెక్రటరీకి 'మాటేటి' సన్మానం

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 7: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌కుమార్‌ను కమీషన్ వ్యాపారి మాటేటి కిరణ్‌కుమార్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా సెక్రటరీ చాంబర్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. మార్కెట్ కమిటీ ఆఫీసర్ తాడేపల్లి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరాములు సమాధి వద్ద నివాళి

అనంతరాములు సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

వైరా రూరల్, ఫిబ్రవరి 7: వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మల్లు అనంతరాములు వర్ధంతి సందర్భంగా ఆయన సమాధికి పూలమాలలు వేసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నందిని దంపతులు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కేంద్ర మాజీమంత్రి మల్లు అనంతరాములు వర్ధంతి సందర్భంగా బుధవారం నిర్వహించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క స్నానాల లక్ష్మీపురం నుంచి గండగలపాడు వరకు నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

వైరా టౌన్, ఫిబ్రవరి 7 : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి ప్రతిభ పరీక్ష పోస్టర్‌ను వైరా ఏఎస్ఐ దొండపాటి వెంకటనారాయణ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోట ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఆయా స్కూల్స్‌లో టెస్ట్‌లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఇండియన్ ఒలింపియాడ్‌కు
హార్వెస్ట్ విద్యార్థి ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7: నగరంలోని హార్వెస్ట్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి సీహెచ్ కృష్ణమాధుర్ ఇండియన్ ఒలింపియాడ్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి బుధవారం తెలిపారు. ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ జూనియర్ సైన్స్ పరీక్షలో జిల్లా నుంచి ఈ విద్యార్థి ఒక్కడే ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థి కృష్ణమాధుర్‌ను హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి అభినందించారు.

సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

సీఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, ఫిబ్రవరి 7 : సత్తుపల్లి రూరల్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్‌ను పెనుబల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, లక్కినేని వినీల్, తేజావత్ తావునాయక్ ఉన్నారు.

సంక్షిప్తం

10, 11వ తేదీల్లో
క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 7 : సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్-క్యాన్సర్ హాస్పటల్, హైదరాబాద్ పర్యవేక్షణలో 10, 11 తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ బాధ్యులు మందపాటి ప్రభాకర్‌రెడ్డి, జంగా సత్యనారాయణ, దొడ్డా కృష్ణయ్య, పెనుగొండ రమేశ్ బుధవారం తెలిపారు. పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీసీఎస్ కోసం స్కూళ్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 7: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బీఏఎస్) పథకంలో పాఠశాలల ఎంపిక కోసం అర్హత గల పాఠశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకుడు కస్తాల సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ బోర్డు, సెంట్రల్ బోర్డు గుర్తింపు పొంది ఉండాలన్నారు. గత ఐదేళ్లలో 7, 10 తరగతుల్లో 90 శాతం కంటే ఎక్కువ ఫలితాలు సాధించి ఉండాలని, అందులో 50 శాతం కంటే ఎక్కువ మొదటి శ్రేణి ఉత్తీర్ణత సాధించి ఉండాలని వివరించారు. ఈ నెల 20లోపు ఖమ్మంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

జేవీఆర్ కళాశాలలో శ్రమదానం

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 7 : పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎం.మాధవి, శ్రీనివాస్ సరేన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. క్రీడా ప్రాంగణంలో పెరిగిన పొదలు, ప్లాస్టిక్ వస్తువులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జీపీ కార్యాలయాల్లో గ్రామసభలు

కారేపల్లి, ఫిబ్రవరి 7 : ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బుధవారం గ్రామసభలు జరిగాయి. వారంరోజులపాటు గ్రామాల్లో చేపట్టాల్సిన ప్రత్యేక పనుల గురించి ప్రత్యేకాధికారులు వివరించారు. ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

12న ఐటీఐ అప్రెంటీస్‌షిప్ మేళా

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7: ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం ఈ నెల 12న ఖమ్మంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో పాల్గొనాలనుకునే విద్యార్థులు తమ సర్టిఫికెట్లతోపాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకున్న కాపీ వంటి ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

పాస్టర్ ఫెలోషిప్ కార్యవర్గం ఎన్నిక

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 7: ఎర్రుపాలెం క్రీస్తు ప్రేమాలయం మందిరంలో మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాకర్ అధ్యక్షతన నియోజకవర్గ పాస్టర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫెలోషిప్ అధ్యక్షుడిగా జీ.తిమోతి, కార్యదర్శిగా వీ.దేవరాజు, ట్రెజరర్‌గా టీ.జీవరత్నం, వైస్ ప్రెసిడెంట్‌గా యోహాను, జాయింట్ సెక్రెటరీగా సత్యపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎం.ఆనందరావు, ఎన్.బాబూరావు, సమూయేలు, దయాకర్, ఆనందరావు, డేవిడ్ వీరయ్య, బాబురావు, పాస్టర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రొటీన్ పౌడర్ పంపిణీ

సత్తుపల్లి, ఫిబ్రవరి 7 : పట్టణంలోని శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రొటీన్ పౌడర్‌ను బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి, గంగారం పీహెచ్‌సీల్లో పంపిణీ చేశారు. ఈ ప్రొటీన్ పౌడర్‌ను ప్రతి బుధవారం అందిస్తున్నట్లు బాధ్యులు తెలిపారు.

ఏపీఆర్ఎం
జాతీయ సభ్యుడిగా వీరభద్రం

వైరాటౌన్, ఫిబ్రవరి 7 : ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మ్యాచ్(ఏపీఆర్ఎం) జాతీయ సమావేశాలు ఫిబ్రవరి 6, 7 తేదీల్లో న్యూఢిల్లీలోని ఏకే భవన్‌లో జరిగాయి. ఈ సమావేశాల్లో తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉద్యమనేత భూక్యా వీరభద్రంను కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరభద్రానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

వేంసూరు, ఫిబ్రవరి 7 : వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో విద్యుత్‌శాఖ సిబ్బంది బిల్లులు తీసేటప్పుడు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌కు సంబంధించి వివరాలు కూడా సేకరిస్తారని, ప్రజలు వారికి సహకరించాలని ఎంపీవో రంజిత్‌కుమార్ కోరారు. సమావేశంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో రమేశ్, జడ్పీటీసీ సుమలత, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఏవో రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ప్రతి పంచాయతీలో పారిశుధ్యంపై దృష్టి సారించినట్లు ఎంపీడీవో జయరామ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కిష్టారం పంచాయతీలో పారిశుధ్య వారోత్సవ ర్యాలీని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. వారం రోజులపాటు ప్రతి పంచాయతీలో పారిశుధ్య సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. కాకర్లపల్లి, కొత్తూరు, గౌరిగూడెం, సదాశివునిపేట, రుద్రాక్షపల్లి, బుగ్గపాడు తదితర గ్రామాల్లో కార్యదర్శులతో పాటు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

కొణిజర్ల, ఫిబ్రవరి 7 : గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో మహాలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామాల స్పెషలాఫీసర్ల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై గ్రామసభలను నిర్వహించారు. చిన్నగోపతిలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలను పరిసరాలను పరిశుభ్రం ఉంచేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

బోనకల్లు మండలంలో..

బోనకల్లు, ఫిబ్రవరి 7: గ్రామాల్లో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ స్పెషల్‌ఆఫీసర్లు అన్నారు. బుధవారం మండలంలోని పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్రతపై గ్రామసభలు నిర్వహించారు. స్పెషల్‌ఆఫీసర్లు పున్నం చందర్, బయ్యవరపు అశోక్, సరిత, శాస్త్రీ, కరుణాకర్‌రెడ్డి, వీరభద్రమ్మ, రాజేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

బోనకల్లు, ఫిబ్రవరి 7: విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని ఏఎంవో రవికుమార్ అన్నారు. బుధవారం బోనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన సమయంలో ఆయన తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధనపై ఆరా తీశారు.

ఘనంగా రమాబాయి జయంతి

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల హాస్టల్‌లో పే బ్యాక్ టు సొసైటీ నాయకులు కొచ్చర్ల శ్రీనివాసరావు, ఏసు రత్నం, సుదర్శన్, వార్డెన్ మాధవి గుంటు సూర్యం బుధవారం రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సతీమణి రమాబాయి త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం నేటి సమాజానికి ఉందన్నారు.

పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌ను
విజయవంతం చేయాలి

జడ్పీ సీఈవో వింజం వెంకటఅప్పారావు

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో అప్పారావు

చింతకాని, ఫిబ్రవరి 7: పల్లెల్లో పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని ఖమ్మం జడ్పీ సీఈవో వింజం వెంకటఅప్పారావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. వారం రోజుల పాటు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వేసవి దృష్ట్యా ట్యాంకర్ల ద్వారా మొక్కలకు నీటిని అందించాలని, మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యమివ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ సైదులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి : డీఏవో

పంటలను పరిశీలిస్తున్న డీఏవో విజయనిర్మల

కూసుమంచి, ఫిబ్రవరి 7: రైతులు యాసంగిలో వేసిన పంటల నమోదు తప్పనిసరి అని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల అన్నారు. మండలంలోని పాలేరులో బుధవారం రైతుల పంట నమోదు రికార్డులను ఆమె పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పంటల నమోదు సక్రమంగా ఉన్నాదా? లేదా? అనే విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. గ్రామాల వారీగా పంటల నమోదును స్పష్టంగా రికార్డుల్లో ఎక్కించాలని ఏఈవోలకు సూచించారు. ఇటీవల వరిలో అగ్గి తెగులు, కాండం తొలిచే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నదని, నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడొద్దన్నారు. కార్యక్రమంలో ఏఈవో రవితేజ, పాల్గొన్నారు.

పాలేరు జలాశయంలో చేప పిల్లలు విడుదల

చేపపిల్లలు వదులుతున్న ఎంపీపీ, ఎంపీడీవో, అధికారులు

కూసుమంచి, ఫిబ్రవరి 7: మండల పరిధిలోని పాలేరు రిజర్వాయర్‌లో బుధవారం ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి, మత్స్యశాఖ నుంచి చాముండేశ్వరి ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులతో కలిసి 43,000 చేప పిల్లలను వదిలారు. గతంలో వదిలిన చేప పిల్లలపై అనేక ఆరోపణలు రావడంతో కలెక్టర్ స్పందించి చేప పిల్లల విడుదలను నాడు నిలిపివేసి ఇతర శాఖల అధికారులకు అప్పగించారు. చేప పిల్లల విడుదల విషయంలో వస్తున్న ఆరోపణలపై జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామిని వివరణ కోరగా చేప పిల్లలను నిరంతరం వదిలే ప్రక్రియ. చేపలు వదిలేటప్పుడు మత్స్య సొసైటీకి తెలియజేస్తాం. గతంలో వచ్చిన ఆరోపణల వల్ల విడుదల వాయిదా వేసి బుధవారం చేప పిల్లలను వదిలామని తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

ఘటనా స్థలంలో కారు

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : ప్రమాదవశాత్తు కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటన సత్తుపల్లి పట్టణంలో బుధవారం జరిగింది. సత్తుపల్లి నుంచి కాకర్లపల్లి వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. కారులో ఉన్నవారికి స్వల్పగాయాలయ్యాయి. ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

విద్యుత్ సిబ్బందికి వివరాలు ఇవ్వాలి

కూసుమంచి, ఫిబ్రవరి 7: గృహలక్ష్మి అమలు కోసం విద్యుత్ బిల్లులు తీసుకోవడానికి వచ్చిన విద్యుత్ సిబ్బందికి సర్వీస్ వివరాలు ఇవ్వాలని ఏడీఈ కోక్యానాయక్ అన్నారు. వారికి ఆధార్, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్‌తోపాటు ప్రజాపాలనలో దరఖాస్తు రశీదులను చూపించాలన్నారు. అద్దె ఇంట్లో ఉన్న వారికి కూడా వివరాలు ఇదే తరహా వివరాలు ఇవ్వాలని కోరారు.

తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

కూసుమంచి, ఫిబ్రవరి 7: గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటిపై శ్రద్ధ వహించాలని ఎంపీడీవో ఆర్ రమాదేవి అన్నారు. కూసుమంచి పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వేసవిలో నీటి సమస్య రాకుండా చూడాలని, పారిశుధ్యం విషయంలో కార్యదర్శులు రోజూ వారీ నివేదిక ఇవ్వాలన్నారు.

రోడ